

# శ్రీమతికి శిక్షణ

పి.వి. రమణ

ఇంటగెలిచి రచ్చగెలవమన్న సామెతలోని అంతరార్థం మొన్న మొన్నటి వరకూ శ్రీపతికి అనూహ్యంగనే మిగిలిపోయినా ప్రస్తుతం మాత్రం అన్ని కాలాలను అధిగమించి రాగలంత వేలవేల మెగావాట శక్తిని ఆ సూక్తి ఎంతగా హక్కుభుక్తం చేసికోగలిగిందో తెలిసొచ్చింది. ఈ తెలిసి రావటంలో కొంత కాలయాపన జరగటంతో అటు ఇల్లు, ఇటు రచ్చా రెండూ వంతులు వేసుకొన్నట్లు శ్రీపతిని వేధించ సాగినై; వెన్నులో క్షణ క్షణమూ పొడవసాగినై. అందరిలానే శ్రీపతి వాళ్ళావిడను అర్ధాంగిగానే భావించాడు. భావించటమే గదు; ఆయా ధర్మాలను తూచా తప్పక పాటించాడు, సాధింపు లొచ్చినా, సంఘర్షణ లొచ్చినా. మాటా మాటా శృతి మించినా, అడపా దడపా వాళ్ళావిడ అలక పాన్పు లెక్కినా, ఆగడం హద్దులు దాటించినా, శ్రీపతే ముందు దిగివచ్చి, శ్రీకృష్ణుడంత మోతాదులో గాక, తనకు వీలైనంతలో, తన అభిమానాన్ని అడుగు బట్టించుకోకుండా వాళ్ళావిడను సముదాయించటం, సర్దిచెప్పుకోవటం, అలకనుండి, పెడసరం నుండి, పెడముఖం నుండీ ప్రసన్నతకు తరలించుకురావటం ... ఈ గ్రంధమంతా గతానుగతికంగా శ్రీపతి అనుభవిస్తూ వస్తున్నదే. అయితే ఇది శ్రీపతి చేతగానితనంగా జమకట్టి, వేడుకతోపాటు, వేపకాయంత వెర్రిని గూడా ఆమె మూట కట్టుకోవటంతో అసలు గొడవ ఆరంభమైంది. ఆ గొడవే పెరిగి పెరిగి నిత్యాగ్నిహోత్రంలా ఇంట్లో వాగ్యుద్ధం—;

ఆవిడ అర్ధాంగిగా వుంటే తనకు బాధ లేదుగాని, తనను, తన వ్యక్తిత్వాన్ని, స్వాతంత్ర్యాన్ని సంపూర్ణంగా ఆక్రమించే అశీలాంగి రూపం దాలిస్తే మాత్రం భరించటం తన వల్ల కాదంటాడు శ్రీపతి. తన అస్తిత్వాన్ని ఒకనదిగా జమగట్టి, ఆమె అంతస్తును సముద్రంలా పెంచుకొన్నదని గూడా శ్రీపతి వాపోతాడు. తనలో ఏదైనా అహం అనే విషం రవ్వ 'ఏదైనా ఎప్పుడైనా చిరు ప్రాణంతో మిగిలి వున్నగాని ఆమె పసిగడితే, కలకంటి కన్నీరనే ఆఖరి అస్త్రశస్త్రంతో దాన్ని నామరూపాల్లేకుండా చేసిందాకా గూడా ఆమె నిద్రపోదని శ్రీపతి దురపిల్లుతాడు.

కొద్దో గొప్పో శ్రీపతి పేరున్నవాడే. అదింకా పెరగటానికి కలంతో సవ్యసాచిలా నిత్యం పోరాటం సాగిస్తున్నవాడే. సాహిత్యంలోని వివిధ ప్రక్రియల వశీకరణకూ పట్టు వదలని విక్రమార్కుని పద్ధతిలో పరిశ్రమిస్తూ వస్తున్నవాడే. సాహితీ ప్రాకారం చుట్టూ నిరంతరం పరిభ్రమిస్తున్నవాడే.

తన అర్ధాంగి అంతంతమాత్రపు చదువు కారణంగా, తన శక్తి సామర్థ్యాలను, కీర్తి ప్రతిష్ఠలను గ్రహించగలిగే సంస్కారాన్ని అలవర్చుకోలేక పోతున్నదని, ఆ చదువుకు మరికొంత పుస్తకజ్ఞానం తోడైతే ఆమెలోనూ మార్పు రాకపోదని, తన మాటనే వేద వాక్యంగా శిరోధార్యం చేసుకోగలదని శ్రీపతి ఆశపడ్డాడు. ఈ ఆలోచనను క్షిప్రమే అమలుపర్చాలని ఆరాటం గూడా చెందాడు. ఒక శలవు దినం నాడు ఆమె

గారు భోంచేసి ప్రశాంతంగా పవళించిన వేళ ఆమె చెంతకు చేరాడు శ్రీపతి. లాలనగా జుట్టు సవరించాడు చూపు వేలితో ఆమె ముక్కుమీద పైనుండి క్రిందకు సున్నితంగా ఓ గీత గీశాడు. కనుబొమ్మల పై అర్ధచంద్రాకారంగా బొటనవ్రేలుతో చెక్కినట్లు చేశాడు.

శ్రీపతి చర్యల్ని వింతగా, విచిత్రంగా గమనిస్తూ వుండి పోయింది అర్ధాంగి తాయారు శ్రీపతి వివిధ అనునయాస్త్రాలు ఇంకా సాగుతూనే వున్నాయి, మెల్లగా ఆమె క్రింద పెదవిని రెండు వేళ్ళతో ముడవబోయాడు.

"చాల్లే సంబడం... ఈ వేళప్పుడేమిటీ కొలువు" శ్రీపతి చర్యలు లోలోన పులకరింతలు కల్గిస్తూనే వున్నా పైకి కసిరింది తాయారు. ఆ కసరటంలోని మెతకతనాన్ని, లొంగుబాటు వైఖరిని గ్రహించలేనంతటి పసివాడు కాదు శ్రీపతి. ఈ అలిపత్తి ఆ గహన్ని అర్థం చేసుకోలేనంతటి అనుభవహీనుడు కాదు గాబట్టే, తన లాలింపు చర్యల్ని మరింత అధికం చేశాడు.

"చెప్తుంటే మీక్కాదూ... అబ్బో ఇట్లా పొంగుకొస్తున్నది ముసలి ప్రేమ, విన్నడగా లేంది..."

ఆలస్యం అమృతం విషం; ఈ లాలింపుల్లోనే, ఈ రసిక వూరడింపుల్లోనే, ఈ పులకరింతల్లోనే ఆమెను బురిడీ కొట్టించి తన అభిమతానికి దాసోహం అనిపించుకోవాలి. తన మాటకు కట్టిపడేసుకోవాలి. ఈ ఆలోచనల్లోనే శ్రీపతి లాలింపు చేష్టలు శృతి మించినై. శృంగార విరుపుల ప్రవేశాల హద్దులు దాటబోతున్నై మరుద పణాల మజిలీలు చేరువ గాబోతున్నై

"ఊరికే ఊరించి చంపకండీ నన్ను.." మొత్తుకుంటూ గునిసింది తాయారు,

"తాయారూ..."

"చెప్పరాదూ..."

"ఇట్లా ఖాళీగా వుండకపోతే నాస్తు పుస్తక పఠనం చేయరాదూ"

"ఈ వయసులోనా?"

"చదువు ఏ వయసులో నైతేనేం? వాల్మీకి రామాయణం వార్ధక్యంలోనే వ్రాసింది; పోతన భాగవత రచన చేసింది. చదువు చాలించేముందే; అంతెందుకు? ఆధునికుల్లో అతిరథ రచయిత లందరూ నెరిసిన జుట్టుతోనే కలాలను కదిలించింది. కవితల నభిషేకించింది..."

"అబ్బబ్బబ్బ...... మొదలెట్టిందమ్మా మళ్ళీ..."

"వినుకోకు తాయారూ; నే జెప్పేది నీ మంచికే; అయినా నే చదవమంటున్నది పాఠ్యపుస్తకాలు కాదు; పదిమందీ మెచ్చిన కథలు, నవలలు, కావ్యాలు మాత్రమే."

"చదివి ఏం చేయాలిట?"

"ఏదైనా చేయొచ్చు. వీలైతే నీవూ చిడా పెడా రచనలు చేయొచ్చు. విసుగూ విరామం లేకుండా ఆ రాసినవన్నీ బండ్లకెత్తించొచ్చు. అప్పుడు నీకెంత విలువ. నీ మాట కెంత గౌరవం. పక్కిళ్ళన్నీ నిన్ను చూట్టానికే పడిగాపులు పడతై. ఏడేడు తరాల పేరుకు నీవు వారసురాలవవుతావు"

"నా వల్లేమవుతుందీ రాయటం ?"

"నాలుగు పుస్తకాలు చదివి కలం పట్టుకో; కలం దానంతటదే నడిచి పోతుంది; కాగితాలు నిండిపోతై పత్రికల వారు పోటీలుపడి ప్రచురిస్తారు వాట్ని."


"బాగానే వుందిగాని నాచేత వ్రాయించే దెవరు?"

"నే నున్నాగా."

"ఇల్లాలు విషయంలో అంత తీరికా, ఇంటిపట్టు అంత బాధ్యతా మీకుంటే వాకిడు పెంచుదు? ఇట్లా, ఇల్లాలు పట్టకుండా కవిత్వమంటూ, చదివేసాకంటూ ఈ తిరుగుళ్ళతో ఏం సాధిద్దామని? ఏవరి నుద్ధరిద్దామని?"

తాయారడిగిన ప్రశ్నలకు శ్రీపతి పెద్దగా కలవరం చెందలేదు. ఇది నిత్యం రగులుతున్న గుండమే; ఈ వాగ్యుద్ధ సాము గరిడీలకు శ్రీపతి అలవాటు పడిపోయాడు. అయితే శ్రీపతి తల్లడిల్లిపోయేదీ, తన్నుకులాడిపోయేది ఒక విషయంలోనే, మొగుడనేవాడు మొదలుకొని ప్రతి విషయాన్నీ ఖండన మండన చేసి, హారతి కర్పూరంలా హరీ అన్పించటం తాయారుకు అలవాటైంది. లేదా పోవీ అయింది ఈ బుద్ధిమాంద్యాన్ని, ఆ బుద్ధి జాడ్యాన్ని శుద్ధి చేసే దెట్లా? ఆ శుద్ధి చేసే సాధన సంపత్తిని ఏ విధంగా తను సమకూర్చుకోవాలి.

"తాయారూ... నే జెప్పేది ఓపిగ్గా విను. విజ్ఞానమనేది జీవితాన్ని గమ్యానికి చేరే వాహనం. కస్తూరి ముడిచిన కొంగులా బ్రతుకు అన్ని హంగుల్తో గుబాళించటానికి ఈ విజ్ఞానమే సాధనం. మంచి పుస్తకాలు అధికంగా చదివినందువల్ల పెరటి వాకిలే గాక, విశాల ప్రపంచమే కళ్ళముందు నిలుస్తుంది; అశోకవనాన్ని గూడా నందనవనంగా మార్చే శక్తి దీనివల్ల వస్తుంది. జ్ఞాన మధికమైన కొద్దీ జీవితం భగవంతుడిచ్చిన బహుమానంగా దర్శనమిస్తుంది; లేదా జరిమానా విధించబడ్డట్లు క్రుంగదీస్తుంది. అక్కరలేని దిగులును క్రమ్మి



నట్లు కనపడుతుంది..." శ్రీపతి బోధ సాగుతూనే వుంది.

తయారులో సహనం నశించింది. ఈ బోధంతా జరిగిన రెవిక మీద మాసినకొంగు కప్పినట్టుగా అనిపించిందామెకు. ముక్కున వేలేసుకొని, కనుపాపలు రెప రెప లాడిస్తూ అన్నది.

" శఠగోపం రోజూ నాకు మీరు పెడుతూనే వున్నారు. పచ్చిపాల మీద మీగడ తీసినట్టు ఉపయోగంలేని ఈ ఉపన్యాసాలు రోజూ చేస్తున్నవే. ఈ బలవంతపు మా ఘుప్నాలు నాచేత చేయించటం మాని, ఇహనుండైనా ఈ తిరుగుళ్ళు మాని ఇంటి పట్టున వుండటం నేర్చుకోండి. కాదూ ఈ కవిత్వాలతో లోకానుద్ధరిస్తానంటూ వాళ్ళా వీళ్ళా పంచలు పట్టుకొని వూరేగండి; నన్ను మాత్రం ఈ విషయంలో వత్తిడి పెట్టొద్దు..." నిక్కచ్చిగా అంది తాయారు.

శ్రీపతి మొదట నివ్వెరపోయినా, తెప్పరిల్లిన తర్వాత మరింత తెంపు తెచ్చుకొన్నాడు. ఇది ఇంట్లోనేగాక, బయట తన ఉనికికీ, ఉన్నతికి సంబంధించిన విషయం, తన సాహితీ మిత్ర బృందం ముందు తన బ్రతుకిప్పుడే పల్చబడపోయింది. ఇప్పుడు శ్రీమతి విసిరిన విసుర్ల దాడితో మనసు మరీ అల్లకల్లోలమైంది. తన మాటల్ని బాడిద పోగుగా ఎంచి, ఆమె మాటల సుడిగాలితో రేగకొట్టినా, తన బోధల్ని అంటువ్యాధిగ ఊహించి అసహ్యించుకొన్నా ఓర్పు వహించాలనుకొన్నాడు. తనూ తెగించి నందువల్ల లాగు తెగటం తప్ప ప్రయోజనంలేదు. ఓపికతోనే కార్యాన్ని సాధించాలనుకొన్నాడు. మూసి వేసుకొన్న శ్రీమతి మనోసింహద్వారాలను తెరిపించాలనుకొన్నాడు. శిలాకుడ్యాలవంటి ఆమె బుద్ధిని అనునయ వాక్యాలతోనే స్పందింపచేయాలనుకొన్నాడు. కారణం? బయట తన బ్రతుకు రాహువు పట్టిన గ్రహణంలా భావించబడుతోంది. సంసార శ్లేషంలో చిక్కుకున్న వ్యక్తిలా ఈసడించబడుతోంది.

తమ సాహిత్య వ్యాసంగంలో భాగంగా శ్రీపతి లతని మిత్రులూ పరస్పరం చర్చా గోష్ఠులు నిర్వహించుకోవాలనుకొన్నారు. వారం వారం ఒక్కొక్కరి ఇంట్లో ఇవి జరగాలని నిర్ణయించుకొన్నారు.

# శ్రీమతికి శిక్షణ

ఆ నిర్ణయం ప్రకారమే ఒక్క శ్రీపతి ఇంట్లో తప్ప మిత్రులందరి ఇళ్లల్లో ఈ చర్చావేదికలు సాగుతూనే వున్నాయి. వారి వారి కవితల్ని, రచనల్ని పరస్పరం వినిపించుకోవటం, మంచీ చెడులను వితర్కించుకోవటం, వీటితోపాటు అర్ధాంగులందించే కాఫీ ఫలహారాలు గూడా వీటితో అంతర్భాగా లవుతూనే వున్నాయి. తన వంతు ప్రకారం 'ఏనాడూ ఈ చర్చాగోష్ఠుల్ని తనింట్లో నిర్వహింపలేక పోయాడు శ్రీపతి. కాఫీ ఫలహారాల సంగతి దేవుడెరుగు; కవితా వ్యాసంగ చర్చలకే దిక్కులేక పోయింది. కారణం; తాయారు నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా చెప్పివేయటమే. "అక్కరకురాని ఈ అవస్థ నేను పడలేను; కాదని వివరెవర్నో ఇంటిమీదికి మీరు తరలించుకు రావటం జరిగితే నా పుట్టింటికి నేను పోతాను. మీకు ఇల్లూ ఇల్లాలే కావాలో, ఈ స్నేహితులూ చచ్చుబండలూ కావాలో మీరే తేల్చుకోండి."


శ్రీపతి అనునయించినా, ఆగ్రహించినా ఈ విషయంలో తాయారొక మెట్టైనా దిగిరాలేదు. పైపెచ్చు మరింత మొండికెత్తింది. వచ్చిన మిత్రుల ముందు ఏ అవమానాన్ని ఎదుర్కోవాలో, ఏ అపకీర్తిని నెత్తిన వేసుకోవాలో అని శ్రీపతి సందిగ్ధంలో దగ్ధమైపోయాడు. 'ఏదో ఒకనాడు తనింట్లోనూ సాహితీ గోష్ఠి జరగాలి. లేకుంటే పెళ్ళాన్ని ఒప్పించలేని చచ్చు పినుగని, ఇంట్లో మాట చెల్లని అప్రయోజకుడని మిత్రులు ఆడిపోసుకుంటారు'ప్పుడే శ్రీపతి నరాల్ని తోడేస్తున్న వేదన. తాయారూ నాలుగు పుస్తకాలు చదివితే ఆమెకూ సాహిత్యపు విలువ తెలుస్తుందనీ, ఆమె హృదయమూ సాధింపు మొండి నిద్రా మత్తు నుండి విడివడి, వివేకంతో వికసిస్తుందని శ్రీపతి ఆశ. బలరాముడు యమునానే దారి మళ్ళించాట్ట; తాను తాయారు మనసు మార్గాన్ని మళ్ళించలేడా?

ఆలోచనల్తో అతలా కుతలైపోతూ శ్రీమతిపై మరో అస్త్రాన్ని ప్రయోగించాలని చూశాడు శ్రీపతి. తాయారువంక నిశ్చలంగా చూస్తూ అన్నాడు.

"తాయారూ... నేనీ భర్తని. నీ బాగోగులు కోరేవాణ్ణి. ఈ దాంపత్య రథ చక్రంలో ఓ చక్రాన్ని. ఏ చక్రం కుంటుపడినా గమ్యం చేరటం దుర్లభం. అందుచేత నే చెప్పేది సంయమనంతో ఆలకించు; సదవగాహనతో ఆదరించు. నే నెందుకు నిన్ను వత్తిడి పెడుతున్నానో గ్రహించు... స్త్రీలు చంద్రమండలానికైనా పోవటానికి సిద్ధపడుతున్న రోజులివి..."

"నాకు గడప దాటే తీరికలేదు గానీ చంద్రమండలంట చంద్రమండలం; అక్కడకు పంపించి పీడా వదిలించుకొందామనా ఏమిటి? అమ్మో...అమ్మో..."

శ్రీపతిని చిరుకోపం ఆవహించింది. తాయారు దెప్పిపొడుపుల తాకీ తాకని వెంపదెబ్బలతో ముఖం కందిపోయింది. ఏ కదలికా



లేని స్వచ్ఛమైన జీవితమే తమ దాంపత్యంలో రాసి పెట్టి వుందని లోలోన వాపోయాడు.

సరే తాయారూ; ఇహ నిన్ను వేధించను, బాధించను. నాదొక్కటే ఆశ; నీవు నాలుగు పుస్తకాలు చదివి నీ తెలివి తేటలకు పదును పెట్టుకొంటే నా కావ్య నాటికలో కవితా కన్యవై నిలుస్తావని, నా భావోద్యానంలో పారిజాత తరువులా గుబాళింపులు వెదజల్లుతావని, నా మిహిరకు, భవితకు వెన్నెల కిరణమై వెలుగుల్నింపుతావని భ్రమ చెందాను. ఇహా ఈ పీకులాట పంచాంగం నీ ముందు విప్పను. నా ఆశలేవీ నీకు చెప్పను. నాపాకులాటేదో నేను పడతాను.'' తాయారు గుండెల్లో శ్రీపతి మాటలు విన్నాక జాలి వూటలా ఉబికింది. శ్రీపతి అవస్థ చూసి లయ్యో అన్పించింది ఆయన కెదురు చెప్పి బాధించటం, వేధించటం నేరమని తాయారు గ్రహించింది. ఆమెలోని స్త్రీత్వం ఆమె మనస్సును కల్లోలపర్చింది.

"నా ముందరే దండకం చదివి, నన్ను ఉబ్బించి అరిచేతులో స్వర్గం చూపిస్తారు.

# శ్రీమతికి శిక్షణ

మాటలతో ఊరించి ఆకాశపు అంచులు చూపిస్తారు..'' గోముగా అంది తాయారు.

"ఉబ్బించటం కాదు తాయారు; నే చెప్పేది వాస్తవం. నీ సహకారముంటే నా బ్రతుకు దశమినాటి వెన్నెలవుతుంది, మనసే జీవనమధువై కావ్యసుధల్ని నా గీతికల్లో నింపుతుంది''

"గుగ్గిల ధూపం ఇంకా ఏందుకు వేస్తారుగని, ఆ పుస్తకాలేవో తీసుకురండీ...'' వినోదిగా అంది తాయారు.

శ్రీపతి ఉబ్బిపోయాడు. నెత్తిమీద బరువేదో దిగిపోయినట్లు ఊరడిల్లాడు. తన భావి సౌధానికి పునాదులు పదిలంగానే వుంటాయని సంబరపడ్డాడు. ప్రేమగా తాయారును దగ్గరకు తీసుకొన్నాడు. గోముగా తలమీద నిమిరాడు.

"నాకు తెలుసు; నా తాయారు మనసు బంగారం. హృదయం సరస మధుర సంగమం. మన జీవిత గుడిలో నేను వలపును; ఆ వలపును పండించే వెలుగువు నీవు...'' తాయారును మరింత చేరువగా హత్తుకొన్నాడు శ్రీపతి.

ఆ రోజునుండి కథాసంకలన పుస్తకాలు నవలలు, ఒకటనేమిటి, తనకు నచ్చినవన్నీ తీసుకొచ్చి తాయారు ముందు పెట్టాడు శ్రీపతి. ఇంటి పనితోపాటు, వీటన్నీ పారాయణం చేసేంది తాయారు. వీటిని పరిశీలించిన తాయారులో ఎన్నో సందేహాలు; ఎన్నో సందిగ్ధాలు; మనసునిండా జెరి గడి బిడి పెట్టే ఆలోచనలు. "ఇంత కాగితం ఏందుకు వృధా చేస్తున్నారో వీటి కొఱకు'' అన్నదే అన్నింటికి మించి ఆమెలో అలుముకు పోయిన వేదన. ఆ వేదనే ఆమె నరనరాల్ని ఆవహించింది. అణువణువునా వ్యాపించింది. అవసరం రాలేదు గనుక, సెలవు చిక్కలేదు గాబట్టి వీటి విషయమై శ్రీపతితో తనకు తానుగా ఏ వ్యాఖ్యానమూ చేయలేదు; ఏ విమర్శనూ వెళ్ళగక్కలేదు.


## క్యాన్సరు విముక్తి (రొమ్ము క్యాన్సరు)



నా పేరు మారుపూడి ప్రభావతి. వయస్సు 48 సంవత్సరములు. నా స్వగ్రామము ఈడుపుగల్లు. నా కుడి రొమ్ముపై క్యాన్సరు కాయవచ్చియుండెను. క్యాన్సరు నిపుణులు రొమ్ము శస్త్రచికిత్స ద్వారా పూర్తిగా తీసివేశారు. అయినా దాని ప్రక్క మళ్ళీ ఒక కంతి లేచినది. అంతేకాకుండా నా కుడిచెయ్యిపై వాపువచ్చి బాధ పెట్టడం మొదలు పెట్టినది. క్యాన్సరు నిపుణులకు చూపించగా ఇది క్యాన్సరు సెకండరీసు వచ్చినది అని, తప్పులేదా నేను ఒక సంవత్సరముకన్నా ఎక్కువ బ్రతకనని ఖండితముగా చెప్పారు. ఇంతలో డా. బాబురావు గారు అంతర్వేద పద్ధతిద్వారా క్యాన్సరు రోగులను నయము చేసినట్లు తెలిసికొని అక్కడికి వెళ్ళి మందు తీసుకొనడం ప్రారంభించాను. 12 వారములు మందు తీసుకొనగా రొమ్ముపై బయలుదేరిన కంతి చేతిపై ఉన్న వాపు పూర్తిగా తగ్గిపోయినది. ప్రస్తుతము నాకు ఎలాంటి బాధలేదు. మేనా పిల్లలతో హాయిగా కాలము గడుపుచున్నాను. డాక్టరు గారికి నా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు అర్పిస్తూ, ఈ స్టేటుమెంటు ఇస్తున్నాను.

ఇట్లు మారుపూడి ప్రభావతి, C/O శ్రీ మారుపూడి బాలసూర్యప్రకాశరావు, పోస్టు ఈడుపుగల్లు, తా. బెజవాడ, జిల్లా : కృష్ణా (ఆంధ్ర)

డాక్టరుగారి అడ్రసు: **డా. యం. బాబూరావు,** క్యాన్సరు ఇన్‌ఫర్మరీ, ఇంటినెం.1—1—271/3, చిక్కడపల్లి, హైదరాబాదు — 500 020.

| పనిచేయు స్థలములు : | ఫోను | రోజులు : |
|---|---|---|
| 1. హైదరాబాదులో | 64735 | ప్రతిగురువారము, శుక్రవారము. |
| 2. మద్రాసులో : కేరాఫ్ హోటల్ సుదారా, ఉస్మాన్‌రోడ్, టి.నగర్, మద్రాస్—17. | 445164 | ప్రతిశనివారము, ఆదివారము. |
| 3. కోయంబత్తూరులో చేరన్ ప్యాలెస్, గోపాంపురం, రైల్వేస్టేషను దగ్గర, కోయంబత్తూరు. | 30558<br>30266 | ప్రతి సోమవారము ఉ. 7 గం. నుండి సా. 7 గం.ల వరకు |
| 4. బెంగుళూరులో హోటల్ బృందావన్, యం.జి.రోడ్, బెంగుళూరు—1. | 53271 | ప్రతిమంగళవారము ఉ. 6గం. నుండి సా 6గం వరకు. |

## రోజుకి 3 వేల గ్రంథాలు

సోవియట్ దేశ వి. ఐ. లెనిన్ ప్రభుత్వ గ్రంథాలయములోని గ్రంథాలు, పత్రికల సంఖ్య 29 మిలియన్లకు చేరుకుంది. ప్రతిరోజూ యీ గ్రంథాలయానికి 3 000 కొత్త పుస్తకాలు వచ్చి చేరుతూంటాయి. మొత్తం పైన సోవియట్ యూనియన్‌లో 360,000 ప్రజా గ్రంథాలయాలున్నాయి. వీటిని 200 మిలియన్ల పాఠకులు వినియోగించుకుంటున్నారు.

సోవియట్ యూనియన్‌లో సాగించిన సామాజిక అధ్యయనాలు సోవియట్ కుటుంబాల్లో 97 శాతానికి తమ స్వంత గ్రంథాలయాలున్నాయని, 70 శాతానికి పైగా సోవియట్ ప్రజలు ప్రతి రోజూ కనీసం ఒక్క గంటయినా చదువుకుందుకు వినియోగిస్తారని తెలుపుతున్నాయి. సోవియట్ దేశంలోని సుమారు 200 ప్రచురణాలయాల నుండి ప్రతి నిముషం 33,000 ప్రతులు, ప్రతి దినమూ 5 మిలియనులు, ప్రతి యేటా 1800 మిలియనుల ప్రతులు వెలువడుతున్నాయి.

శాస్త్రీయ కమ్యూనిజం ప్రతిపాదకులు మార్క్స్, ఏంగెల్స్, లెనిన్‌ల రచనలు పెద్ద ఎత్తున సోవియట్ దేశంలో ప్రచురింపబడుతున్నాయి. మార్క్స్, ఏంగెల్సుల రచనలు 83 మిలియన్‌ల ప్రతులు, లెనిన్ రచనలు 290 మిలియన్ల ప్రతులు ప్రచురింపబడుతున్నాయి. సువిఖ్యాతులయిన రష్యన్, సోవియట్, విదేశీ రచయితల గ్రంథాలు, అలాగే జాతీయ సాహిత్యాలకు చెందిన ప్రతిభావంతులయిన రచయితల గ్రంథాలు పెద్ద యెత్తున ప్రచురింపబడుతున్నాయి.

– [ సో వా సం. ]

శ్రీపతి మాత్రం శరీరంలోపు తన మహో భీష్టాన్ని సర్వోత్కృష్టంగా నెరవేర్చుకోగలిగాడు. రెండు మూడు పర్యాయాలు తనింట్లోనూ సాహితీ మిత్రులతో చర్చాగోష్ఠులను నిర్వహించ గలిగాడు. రాయూరూ లోగడలా అడ్డు చెప్పక, పెడముఖం పెట్టక అతిథి మర్యాదల్లోనూ ఏలోటూ లేకుండా సహకరించింది. ఇది శ్రీపతికి మహానానందం కల్గించింది; మిత్రుల ముందు ఠీవిగా తలెత్తుకొనే అవకాశాన్ని కల్పించింది.

అయినా తాయారులో ఇటీవలగా ఏర్పడ్డ మౌనం, అలవడ్డ గంభీరం శ్రీపతి గమనించక లేదు. ఈ మౌన గంభీరతలు పుస్తక పఠనం వల్ల ఆమెలో పెరుగుతున్న సాహిత్య జిజ్ఞాసకు చిహ్నంగా, తర్క చింతనకు సంకేతంగా శ్రీపతి భావించాడు. నాలుగైదు రోజులు గడిచినై. తాయారు స్తబ్దత ఇంత గూడా సడలలేదు. మానుగాలు గృహకృత్యాలకది అవరోధం కాకపోయినా, లోగడ వాదించుకొన్న, వేదించుకొన్నా తామిద్దరి మధ్యా పరస్పరం వుండే అనుబంధమేదో కొంత సూక్ష్మం తంగానైనా దిగజారినట్టూ, ప్రశాంత వాతావరణంలో రేఖామాత్రపు అసౌందర్యం ఆవరించినట్టూ శ్రీపతిలో సంశయం ఏర్పడకపోలేదు.

మరో రెండ్రోజులు గడిచినై; ఈ స్తబ్దత గుండెల్ని గుంజి పిసుకుతున్నట్టుగా భావించి శ్రీపతే తాయారును కదిపిచూశాడు. ఫలితంగ ఆమె నుండి వెలికి వచ్చిరాని చిరునవ్వే ఎదురైంది.

"ఆ పుస్తకాలపై నీ ఉద్దేశ్యమేదో చెప్పవుగాదు" అడిగిన శ్రీపతి వైపు చూసింది తాయూరు. ఆ చూపులో లోగడ తారట్లాడే చిలిపి తనంగాని, కలివిడి తత్వంగాని లేకపోగా గంభీరంతో నిండిన సునిశిత తీక్షణతను పసిగట్టాడు శ్రీపతి.

"చెప్పటం అవసరమా ?"

"అవసరమనేగదా అడిగింది."

"బాధపడరు గదా !"

"బాధెందుకు ? విమర్శ వివేకాన్ని పెంచుతుంది."

"అయితే ఆ రాతలన్నీ నాకేమిటో వింతగా, విచిత్రంగా వున్నై. ఊహాల్లోని ఆదర్శంతప్ప, జీవితాన్ని విశ్లేషించే వాస్తవికత ఇంత గూడా లేదు. అవన్నీ అభూత కల్పనల ఉల్లికలు తప్ప, హృదయాన్ని కదిలించి, కరిగించి యోచింపచేసే విషయ పరిజ్ఞానం వాటిల్లో శూన్యం" లాసిగ చెప్పింది తాయారు.

"ఊం...కానీ"

"ఒక రచనలో గుండెల్లో గుండు దూసుకుపోయి అయిపోయాడనుకొన్న హీరో, హాస్పటల్‌లో చేరి బ్రతుకుతాడు ఎట్లా బ్రతికాడన్నదిడాక్టర్లకే ఆశ్చర్యం వేస్తుంది. మరో రచనలో నిరంతరం కార్లమీద కాలం దొర్లించే కలవారి షోకిల్లారాయుడు, ఉన్నట్లుండి, ఏదో పూనకం వచ్చినట్లు నిరుపేద అమ్మాయిని చూసి ఈమె నా భార్య కావాలనుకుంటాడు. అనుకోవటమే గాదు, తండ్రి నుండి విడిపోయి ఆమె గుడిసెలోన కాలం గడుపుతూ, రిక్షా లాగి పొట్ట నింపుకొంటాడు..."

"అట్లా జరగాలనేగదా ఈ రచనలిచ్చే సందేశం" తాయారు సమాధాన మివ్వకుండా తిరిగి ప్రారంభించింది

ఉబుసుపోని కుర్రాళ్ళ వెర్రి మొర్రి ప్రేమాయణం మినహా ఈ రచనల్లో వేరే ఏముంది? కాసేపు కన్నీళ్ళు, మరి కాసేపు కౌగిళ్ళు. అవసరం లేని, అర్థంలేని అరకొర శుద్ధ నీతి బోధనలు. ఇవన్నీ అభూత కన్పనలు. ఆలోచనలేని ఆలాపనలు. రూపం లేని చిత్రాలు. నేల విడిచిన సాములు సమాజాన్ని సమగ్రంగా అవగాహన చేసుకోలేని ఈ ఆత్మవంచన రచన లెందుకు? వేళ్ళు లేని ఈ మొక్కలవల ఉపయోగమేముంది? సుష్టుగా భోంచేసి పేదవాడి ఆకల్ని గూర్చి, దయనీయ శోకాన్నిగూర్చి వ్రాసి ప్రయోజనమేముంది? ఆ బడుగు జీవుల జీవన గమనంలో ఈ రచయితలు యదార్థ జీవితంలో ఒక్క అడుగు వేసి సాగగలరా? ఇది వంచన గాకేమిటి? వేళ్ళులేని ఈ సందేశ మొక్కలు భూమ్మీద నిలువగలుగుతాయా? ఇవి చదవటం కేవలం కాలక్షేపానికే అయితే ఏటి అవసరం నాకు లేదు యదార్థ జీవిత స్పర్శ, అనుభవ పరిశీలన లేని దుష్ట డాంబిక రచనలివి. ఆకాశంలో క్షణక్షణమూ రూపాలు మారే మేఘాల్లా వున్న, ఈ కృత్రిమ రంగు రచనలతో నాకు పనిలేదు. ఏహో కల్పిత రోగాలతో కొట్టుకు మిట్టపడే ఈ పుస్తకాల్ని చదివే అవసరం నాకంతకంటే లేదు ఊహల అలల మీద ఉండటం నాకు రోత. నా దాంపత్యాన్ని నేను చక్కదిద్దుకోవటానికి, నా బ్రతుకును సాఫల్యం చెందించుకోటానికి నాకున్న శక్తి పాటి విజ్ఞానం నాకు చాలు..."

హృదయంలోని ఉద్వేగాన్ని స్వరంలో అణచిపెట్టి వీలైనంత శాంతంగా, ...

**రచయితలకు మనవి**

అంతర్జాతీయ బాల సంవత్సరము సందర్భముగా, స్నేహసాహితి బాల సాహిత్య కథల పోటీ నిర్వహించనున్నది. ఉత్తమ కథలకు 116 రూ బహుమతి. ఇంకా యువరచయితల కథలు, నవలలు, కవితలు ప్రచురణకై పంపవచ్చు— పోటీ వివరాలకు:

**స్నేహసాహితి**

శివాలయంవీధి—విజయవాడ—520001.



**దేహపుష్టికి ఆరోగ్యానికి**

పండిత డి. గోపాలాచార్యులవారి

**జీవామృతం**

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

**ఆయుర్వేదాశ్రమం**

(ప్రైవేట్) లిమిటెడ్

మదరాసు 17.



**నెలకు రు. 1000 సంపాదించండి**

ఎలక్ట్రిక్ గైడు రు. 10, ఫొటోగ్రఫీ రు. 6, ట్రాన్సిస్టరు రేడియో గైడు రు. 10, వివాహపు జీవితము 100 బొమ్మలతో సహా రు 7, సెక్సు గైడు 88 బొమ్మలతో సహా రు. 10, 300 కుటీర పరిశ్రమ గైడు రు. 15, డ్రాయింగ్ మరియు పెయింటింగ్ రు. 8, 350 ఎంబ్రాయిడరీ డిజైన్లు రు. 8, పోస్టేజి రు 1—50 ప్రతి ఒక్కటి.

**ILFA BOOK DEPOT**

Aligarh-25.


# శ్రీమతికి శిక్షణ

రంగా చెప్పింది తాయారు. శ్రీపతికి మరో సారి చెంప పెట్టు పెట్టినట్లైంది. కష్టించని మర్మపు తాకిడితో శరీర మాసాంతం కమిలినట్లైంది అకస్మాత్తుగా తనకేదో గూనివచ్చి క్రుంగిపోతున్నట్లనిపించింది. నలుగురితో నారాయణా అన్నట్లు అతి సాధారణంగా, సంసార పక్షంగా కాలం గడిపే తాయారేనా ఇం[త] విశ్లేషించిందన్న భావం ప్రబలమై, అంకుశమై తనని నెన్నాడుతున్నట్లనిపించింది. తాయారులో ఏదైతే విరిగిపోవాలని చూశాడో, ఆ శక్తే అనంతమై, అభేద్యమై తన వేధాలకి నిరుకార్చి సాగింది. అదిలోకం నుండి ఆదో లోకంలోకి పోతున్నట్లుగా రెప్పకులాడి పోయాడు శ్రీపతి;

"ఇంతకన్నా ఈ రచనల్లో నీ కష్టించిందేమిలేదా?" నూతిలో నుండి అడిగినట్లు అడిగాడు శ్రీపతి.

"సమాజాన్ని స్పందింపజేసే శక్తి వీటిలో ఏ కోశానా లేదు పైగా ఆ సమాజాన్ని వర్గ వర్గాలుగ విడగొట్టటానికే ఉపకరిస్తాయి. అన్నీ నవ్వులూ, మాయలూ, సమాజ కల్మష ముఖాచ్ఛాదనను విప్పి చూపేవిగాని, సామాజిక బాధను నిజాయితీగా నిర్మూలించేవిగాని కావు. చిన్నపిల్లలాడుకునే బొమ్మల కొలువుల్లాంటివే ఈ రచనలు..."


నిక్కచ్చిగా చెప్పింది తాయారు.

శ్రీపతి మౌనంగా వుండిపోయాడు. అంతరంగంలో సముద్ర మదనం. మనసులో గుబగుబల అరుపులు. తాయారు లేచి వంటింటివైపు నడిచింది. భగా లా ల్లా తరుముకొస్తున్న ఆలోచనల్ని, అయోమయమనే సీసాలో బంధించి, ఏదో నిర్ధారణకొచ్చినట్లు వీధిలోకెళ్ళాడు శ్రీపతి

మరో వారం రోజుల తర్వాత యథాలాపంగా వంటింట్లోకివెళ్ళిన శ్రీపతి నెత్తిమీద సమ్మెట పోటు పడ్డట్లు దిమ్మెరబోయాడు; కాళ్ళల్లో సత్తువ నెవరో తోడివేసినట్లు తూలి పడబోయాడు. ఎటేనా వున్నట్టుండి మాడిపోయినట్లు తన కళ్ళ ముందంతా అంధకారం;

ఉద్గ్రంథాల పఠనంతోనైనా తాయారు ఆలోచనా సరళి –ఉమారవుతుందని రెండు రోజుల క్రితం శ్రీపతి తెచ్చి తాయారుకిచ్చిన దట్టమైన బైండుతో అలంకరింపబడ్డ ప్రసిద్ధ నవలలు... ఆ నవలలు... భగభగ లాడుతున్న స్టౌమీది వంట పాత్రలపై మూతలుగా ఉపయోగిస్తున్నది తాయారు పొగలో, ఆవిరితో అవి వాటి రూపాల్ని కోల్పోయి, చీకి, చివికి అసహ్యంగా వికారంగా వున్నై; దీనంగా శ్రీపతి వైపు చూస్తున్నై.

షాకునుండి తేరుకొన్న శ్రీపతి నెత్తి నోరూ కొట్టుకొని 'తాయారూ' అంటూ ఒక్క గావుకేక పెట్టాడు. పెరట్లో వున్న తాయారుకు ఆ కేక వినిపించిందో లేదో మరి!



న్యూఢిల్లీలో తెనుగు కళాజ్యోతి వారి నాల్గవ వార్షికోత్సవ సందర్భంగా జరిగే వేడుకలలో వేసిన "దేముడ నీకు దిక్కెవరు?" (సౌజన్య రచన)లో ఒక దృశ్యం.


**చర్మ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!**



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అనవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మ వ్యాధుల్కు పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ, రండి

**డా॥ దేవర**, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి : 26, నార్త్ ఉస్మాన్ రోడ్, మద్రాసు-17